నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 5 సంచిక: 14 | సోమవారం, 15 జూన్ 2026 | పేజీలు - 8 | వెల : 3/-






# బడిలో బ్రేక్ ఫాస్ట్!

## ఎనిమిది జిల్లాల్లో పైలట్ ప్రాజెక్ట్



### రేపటి నుంచి అమలుకు చర్యలు

- 33 జూనియర్ కళాశాలల విద్యార్థులకు అల్పాహారం
- ఇప్పటికే 39 చోట్ల కిచెన్లు ఏర్పాటు
- ప్రాథమికంగా ₹299 కోట్ల బడ్జెట్
- పైలెట్ ప్రాజెక్ట్ సక్సెస్ అయితే అన్ని జిల్లాలకు విస్తరణ
- ఇంటర్ విద్యార్థులకూ మధ్యాహ్న భోజనం

2

**పైలట్ ప్రాజెక్టు..**

వికారాబాద్, నారాయణపేట, సంగారెడ్డి, రంగారెడ్డి, హనుమకొండ, వరంగల్, హైదరాబాద్, మేడ్చల్–మల్కాజిగిరి

తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో చదివే పేద విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక 'బ్రేక్ ఫాస్ట్' (ఉదయపు అల్పాహారం) పథకానికి శ్రీకారం చుట్టింది. కొడంగల్‌లో పైలట్ ప్రాజెక్టుగా విజయవంతమైన ఈ పథకాన్ని సోమవారం నుంచి తొలి విడతగా ఎనిమిది జిల్లాల్లో అధికారికంగా ప్రారంభించనున్నారు. మొదటి దశలో మొత్తం 1,302 విద్యాసంస్థలను ఎంపిక చేయగా, అందులో 1,269 పాఠశాలలు, 33 జూనియర్ కళాశాలలు ఉన్నాయి. దీని ద్వారా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 1,44,610 మంది విద్యార్థులకు వారంలో ఆదివారం మినహా మిగిలిన ఆరు రోజులు వేడివేడి, రుచికరమైన ఉదయపు అల్పాహారాన్ని ప్రభుత్వం అందించే ఏర్పాట్లు చేస్తోంది.

# కాంగ్రెస్ సినిమా ఫస్ట్ ఆఫ్ ఫెయిల్



రాజన్న సిరిసిల్ల: **వాస్తవ తెలంగాణ** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికార సినిమా ఫస్ట్ అఫ్ పూర్తిగా ఫెయిల్ అయింది.. సెకండ్ ఆఫ్ పై ప్రజలకు ఆశ లేదు.. మళ్లీ రాష్ట్రానికి కేసీఆర్ నాయకత్వమే కావాలని ప్రజలు కోరుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కె.తారక రామారావు అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో, వేములవాడ పట్టణంలో శనివారం నియోజకవర్గస్థాయి డిజిటల్ సభ్యత్వ నమోదు కార్య క్రమాలకు కేటీఆర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, సినిమా ఫస్ట్ హాఫ్ డిజాస్టర్ అయినప్పుడు సెకండ్ హాఫ్ పట్ల ప్రేక్ష?కుల్లో నిరాశ ఎలా ఉంటుందో.. ఈ ప్రభుత్వ పనితీరు కూడా అలాగే ఉందన్నారు. అమ్మ విలువ, అన్నం విలువ అవి లేనప్పుడే తెలుస్తాయని, ఇప్పుడు ప్రజలు అలాంటి పరిస్థితినే ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం 'తరుగు' పేరుతో రైతులను నిలువునా మోసం చేస్తోందని, ఎరువుల దుకాణాల వద్ద రైతులు మళ్లీ పాత రోజుల మాదిరిగా క్యూల్లో నిలబడే దుస్థితి వచ్చిందని అన్నారు. ధాన్యం కొనుగోలుకు సంచులు లేక రైతులు ఇబ్బందులు పడుతుంటే, రాహుల్ గాంధీకి మాత్రం సంచుల సంచులు డబ్బులు వెళ్తున్నాయని ఆరోపించారు. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎన్నికల ముందు బాండ్ పేపర్ పై రాసిచ్చిన హామీలను ఇప్పటికీ అమలు చేయలేదని, దీనిపై సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. హిట్లర్ తనకు స్ఫూర్తి అని చెప్పుకున్న సీఎం రేవంత్ రెడ్డి నుంచి ప్రజలు ఇంకేం ఆశించలేరని, ఆయనకు డైలాగులు ఎక్కువ–పని తక్కువ అని ఎద్దేవా చేశారు. ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌కు అవమానం జరిగేలా వ్యవహరించిన వ్యక్తి రేవంత్ రెడ్డేనని ఆరోపించారు. ప్రజలు పాలు ఇచ్చే బర్రెను వదిలి, తన్నే దున్నపోతును తెచ్చుకున్నట్టుగా కాంగ్రెస్‌ను ఎన్నుకున్నారని వ్యాఖ్యానిం చారు. తెలంగాణలోని 119 నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కేసీఆరేనని, మళ్లీ కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి అవసరమని స్పష్టం చేశారు. "నాకు జన్మనిచ్చింది శోభమ్మ అయితే, రాజకీయంగా పునర్జన్మనిచ్చింది సిరిసిల్ల ప్రజలే" అని కేటీఆర్ భావోద్వేగంతో చెప్పారు. రూపాయి పంచకుండా, చుక్క మద్యం పంచకుండా ప్రజల ఆశీర్వాదంతో గెలిచినందుకు సిరిసిల్ల ఎమ్మెల్యేగా గర్వపడుతున్నానని తెలిపారు. కార్మిక, ధార్మిక క్షేత్రమైన సిరిసిల్లను కేసీఆర్ నాయకత్వంలో జిల్లాగా మార్చి రూపురేఖలు మార్చామని చెప్పారు. ఈ నెల 25 తర్వాత వేములవాడ నియోజకవర్గంలోని ప్రతి మండలాన్నీ స్వయంగా సందర్శించి ప్రజల సమస్యలు తెలుసుకుంటా నని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో గులాబీ జెండా గెలుపును ఎవరూ అడ్డుకోలేరని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి, కొండూరి రవీందర్ రావు, తుల ఉమా, తోట ఆగయ్య, న్యాలకొండ అరుణ, జిందం కళ జిందం చక్రపాణి, చీటీ నర్సింగారావు, గూడూరి ప్రవీణ్, వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు, మాజీ మున్సిపల్ చైర్మెన్ రామతీర్థపు మాధవి, ఏనుగు మనోహర్ రెడ్డి, గజానంద రావు పాల్గొన్నారు.

# నేరెళ్ల బాధితులకు ఇకనైనా న్యాయం చేయాలి



హైదరాబాద్ : **వాస్తవ తెలంగాణ** నేరెళ్ల బాధితులకు ఇకనైనా న్యాయం జరిగేలా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్ బంజారాహిల్స్ లోని టీఆర్ఎస్ కార్యాలయంలో నేరెళ్ల బాధితులు కల్వకుంట్ల కవితతో సమావేశమయ్యారు. సిరిసిల్ల జిల్లాలోని మానేరు నది నుంచి ఇసుక అక్రమ రావాణాను అడ్డుకునేందుకు ప్రయత్నించిన తమపై అప్పటి ప్రభుత్వం, పోలీసులు వ్యవహరించిన తీరును బాధితులు వివరించారు. నేతల పరామర్శలే తప్ప తమకు న్యాయం దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కవిత స్పందిస్తూ నేషనల్ ఎస్సీ కమిషన్, తెలంగాణ ఎస్సీ కమిషన్ నేరెళ్ల ఘటనపై విచారణ జరిపి రూపొందించిన నివేదికలు వెలుగు చూసేలా తాము ఒత్తిడి తీసుకు వస్తామని తెలిపారు. నేరెళ్ల బాధితులను కాంగ్రెస్, బీజేపీలు రాజకీయ అవసరాల కోసం ఉపయో గించుకున్నాయని విమర్శించారు. అడ్వొకేట్ జనరల్ ప్రత్యేక చొరవ తీసుకుని నేరెళ్ల బాధితుల పక్షాన గట్టి వాదనలు వినిపించి నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నేరెళ్ల బాధితులు కోల హరీశ్, పెంట బానయ్య వారి కుటుంబ సభ్యులు, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

**టీఆర్ఎస్ కు బాధితుడి విరాళం**

తెలంగాణ రక్షణ సేన పార్టీకి నేరెళ్ల బాధితుడు పెంట బానయ్య విరాళం ఇచ్చారు. శనివారం పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల కవితకు రూ.10 వేల విరాళం అందజేశారు. తమ పక్షాన గొంతు విప్పి న్యాయం చేయాలని కల్వకుంట్ల కవితను కోరారు. ఆమె స్థాపించిన టీఆర్ఎస్ పార్టీకి తన వంతు సాయంగా విరాళం అందజేశానని చెప్పారు.



# కేంద్ర, రాష్ట్రాలు కలిస్తేనే అభివృద్ధి సాధ్యం

- గత ప్రభుత్వ మూర్ఖత్వం వల్ల తెలంగాణకు నష్టం
- కేంద్రం నుండి నిధులొస్తున్నాయి
- 7 ఏళ్లలో రూ.22 వేల కోట్ల నిధులు తీసుకొచ్చా
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

**వాస్తవ తెలంగాణ** :రెండు చేతులు కలిస్తేనే చప్పట్లు వస్తాయి. అట్లనే కేంద్రం, రాష్ట్రం కలిస్తేనే అభివృద్ధి సాధ్యమని గత ప్రభుత్వ మూర్ఖపు పాలనవల్ల తెలంగాణ చాలా నష్టపోయిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి పార్టీ సంజయ్ కుమార్ తెలియజేశారు. ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గం బొల్లారంలో రోడ్డు విస్తరణ పనులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తున్నందువల్లే కేంద్రం నుండి నిధులొస్తున్నాయన్నారు. గ్రామాలకు మండలానికి కనెక్ట్ చేసేలా తగిన నిధులొస్తున్నాయని, గత ఏడేళ్లలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.22 వేల కోట్ల నిధులు తీసుకొచ్చానన్నారు.

**కలిసి పనిచేస్తేనే అభివృద్ధి**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యం. ఎన్నికల వరకే రాజకీయాలు ఎన్నికల తరువాత గెలిపించిన ప్రజల కోసం నియోజకవర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు పోతున్నాం. గత 7 ఏళ్లలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం 22 వేల కోట్లకుపైగా కేంద్ర నిధులు తీసుకొస్తే, అందులో రోడ్ల నిర్మాణం కోసమే 10 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులు ఖర్చు చేసినం. అందులో భాగంగా మేడిపల్లి గోవిందారం, మల్యాల నుండి కాచారం రోడ్ల విస్తరణ పనులకు 45 కోట్ల రూపాయలు ఖర్చు చేసి విస్తరించాం.కేవలం జాతీయ రహదారుల విస్తరణ కోసమే 5 వేల కోట్ల రూపాయలు తీసుకొచ్చినం. దీంతోపాటు సెంట్రల్ రోడ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఫండ్, జాతీయ ఉపాధి హామీ పథకం, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద గ్రామాల్లో రహదారుల నిర్మాణానికి మిగిలిన నిధులు తీసుకొచ్చి ఖర్చు చేస్తున్నం. ఇప్పటి వరకు ఈ నియోజకవర్గంలో ఎంపీగా పని చేసిన ఏ నాయకుడు కూడా ఈ స్థాయిలో నిధులు తీసుకువచ్చిన దాఖలాలు లేవు.

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని దేశంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుదాం. కలిసి రావాలని అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులను, నాయకులను కోరుతున్నా.

# జనగామ విద్యార్థుల కరాటే ప్రతిభకు నిదర్శనం ఐదుగురు బ్లాక్ బెల్ట్ సాధన

**వాస్తవ తెలంగాణ** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని 2022 సంవత్సరంలో కరాటే శిక్షణలో చేరిన జనగామ గ్రామానికి చెందిన ఐదుగురు విద్యార్థులు నాలుగేళ్ల కఠోర సాధన అనంతరం 2026 జూన్ నెలలో ప్రతిష్టాత్మక బ్లాక్ బెల్ట్‌ను సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచారని కరాటే మాస్టర్ కొండ లక్ష్మీనర్సు, గ్రాండ్ మాస్టర్ కామిండ్ల రాజయ్య తెలిపారు. ఆదివారం దోమకొండ గ్రామంలో నిర్వహించిన బ్లాక్ బెల్ట్ పంపిణీ కార్యక్రమంలో పలు గ్రామాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 23 మంది విద్యార్థులు బ్లాక్ బెల్ట్‌లు అందుకున్నారు. జనగామ, దోమకొండ, పెద్దమల్లారెడ్డి, రామాయంపేట, అంచనూర్, సంగమేశ్వర తదితర గ్రామాల నుంచి విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థులను గ్రాండ్ మాస్టర్ కామిండ్ల రాజయ్య, మాస్టర్ కొండ లక్ష్మీనర్సు అభినందిస్తూ, కరాటే ద్వారా క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం మరియు స్వీయ రక్షణ నైపుణ్యాలు పెంపొందుతాయని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థులను అభినందించి వారి భవిష్యత్తు విజయాలకు శుభాకాంక్షలు తెలిపారు.

**బ్లాక్ బెల్ట్ పోటీల్లో జనగామ విద్యార్థుల ప్రతిభ**

ఉమ్మడి దోమకొండ మండల స్థాయిలో ఆదివారం నిర్వహించిన బ్లాక్ బెల్ట్ పోటీల్లో జనగామ గ్రామానికి చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచి గ్రామానికి మంచి పేరు తీసుకువచ్చారు.

ఈ పోటీల్లో మంగలి అఖిల్ మరియు డాకూరి ధనుష్ తలా 421 మార్కులు (500కు) సాధించి సంయుక్తంగా రెండవ స్థానం దక్కించుకున్నారు. కేవలం ఒక మార్కు తేడాతో మొదటి స్థానాన్ని కోల్పోవడం విశేషం.

అలాగే చాకలి మనోజ్ 412 మార్కులతో 6వ స్థానం, దండుగుల భరత్ 380 మార్కులతో 15వ స్థానం, డాకూరి లిఖిత 371 మార్కులతో 17వ స్థానం సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు.

విజేత విద్యార్థులను గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి గ్రామానికి, మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

**విద్యార్థుల ఫలితాలు:** డాకూరి ధనుష్ -- 421/500 -- 2వ స్థానం మంగలి అఖిల్ -- 421/500 -- 2వ స్థానం చాకలి మనోజ్ -- 412/500 -- 6వ స్థానం దండుగుల భరత్ -- 380/500 -- 15వ స్థానం డాకూరి లిఖిత -- 371/500 -- 17వ స్థానం విజేత విద్యార్థులకు అభినందనలు. ఈ వార్తకు శీర్షికగా "బ్లాక్ బెల్ట్ పోటీల్లో జనగామ విద్యార్థుల సత్తా -- ఇద్దరికి ద్వితీయ స్థానం" అని ఇవ్వవచ్చు.





# బడిలో.. బ్రేక్‌ఫాస్ట్

## ఎనిమిది జిల్లాల్లో పైలట్ ప్రాజెక్ట్

- రేపటి నుంచి అమలుకు చర్యలు
- 33 జూనియర్ కళాశాలల విద్యార్థులకు అల్పహారం
- ఇప్పటికే 39 చోట్ల కిచెన్లు ఏర్పాటు
- ప్రాథమికంగా ₹299 కోట్ల బడ్జెట్
- పైలెట్ ప్రాజెక్ట్ సక్సెస్ అయితే అన్ని జిల్లాలకు విస్తరణ
- ఇంటర్ విద్యార్థులకూ మధ్యాహ్న భోజనం

**వికారాబాద్, నారాయణపేట, సంగారెడ్డి, రంగారెడ్డి, హనుమకొండ, వరంగల్, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజిగిరి**

తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో చదివే పేద విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక 'బ్రేక్ఫాస్ట్' (ఉదయపు అల్పాహారం) పథకానికి శ్రీకారం చుట్టింది. కొడంగల్‌లో పైలట్ ప్రాజెక్టుగా విజయవంతమైన ఈ పథకాన్ని సోమవారం నుంచి తొలి విడతగా ఎనిమిది జిల్లాల్లో అధికారికంగా ప్రారంభించనున్నారు. మొదటి దశలో మొత్తం 1,302 విద్యా సంస్థలను ఎంపిక చేయగా, అందులో 1,269 పాఠశాలలు, 33 జూనియర్ కళాశాలలు ఉన్నాయి. దీని ద్వారా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 1,44,610 మంది విద్యార్థులకు వారంలో ఆదివారం మినహా మిగిలిన ఆరు రోజులు వేడివేడి, రుచికరమైన ఉదయపు అల్పాహారాన్ని ప్రభుత్వం అందించే ఏర్పాట్లు చేస్తోంది

వాస్తవ తెలంగాణ

**ఎనిమిది జిల్లాల్లో..**

మొదటి విడతలో భాగంగా ఎంపిక చేసిన ఎనిమిది జిల్లాల్లో హరే కృష్ణ మూమెంట్ ఛారిటబుల్ ట్రస్ట్, మన్నా ట్రస్ట్‌కు ప్రభుత్వం ఈ పంపిణీ బాధ్యతలను అప్పగించింది. హరే కృష్ణ మూమెంట్ సంస్థ వికారాబాద్, నారాయణపేట, సంగారెడ్డి, రంగారెడ్డి, హనుమకొండ, వరంగల్ జిల్లాల్లోని 1,162 పాఠశాలలు, 21 జూనియర్ కళాశాలలకు చెందిన 1,14,184 మంది విద్యార్థులకు అల్పాహారాన్ని అందిస్తుంది. అలాగే మన్నా ట్రస్ట్ హైదరాబాద్, మేడ్చల్‌మల్కాజిగిరి జిల్లాల్లోని 107 పాఠశాలలు, 12 కళాశాలలకు చెందిన 30,426 మంది విద్యార్థుల ఆకలి తీర్చనుంది.



**మూడు రోజులు పాలు... మరో మూడు రోజులు రాగి జావ**

విద్యార్థుల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు అల్పాహారంతో పాటు వారంలో మూడు రోజులు పాలు, మరో మూడు రోజులు రాగి జావను అందించనున్నారు. ప్రీప్రైమరీ నుంచి 5వ తరగతి చదివే చిన్న పిల్లలకు 75 మి.లీ., ఆపై తరగతుల విద్యార్థులకు 100 మి.లీ. చొప్పున పాలు పంపిణీ చేస్తారు. అల్పాహారంలో భాగంగా సోమవారం దోసె, మంగళవారం మిల్లెట్ ఇడ్లీ, బుధవారం పూరీకూర, గురువారం బోండా, శుక్రవారం ఇడ్లీ, శనివారం ఉప్మా అందించేలా ప్రధానోపాధ్యాయులకు ప్రభుత్వం మెనూ ఖరారు చేసింది. చిన్న పిల్లలకు 150 గ్రాములు, 6 నుంచి 12వ తరగతి వారికి 200 గ్రాముల చొప్పున ఉప్మాను వడ్డించనున్నారు.



**39 చోట్ల కిచెన్... ₹299 కోట్ల బడ్జెట్**

ఈ బృహత్తర పథకం నిర్వహణ కోసం ప్రభుత్వం అత్యంత ఆధునికమైన కేంద్రీకృత వంటశాలల (సెంట్రలైజ్డ్ కిచెన్లు) నిర్మాణాన్ని విద్యాశాఖ చేపడుతోంది. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో మొత్తం 39 చోట్ల ఈ కిచెన్ల ఏర్పాటుకు ప్రభుత్వం ₹299.90 కోట్ల భారీ బడ్జెట్ అంచనా వేసింది. ఇందులో భాగంగా ఇప్పటికే అందుబాటులో ఉన్న 7 కిచెన్లను అత్యాధునికంగా ఉన్నతీకరిస్తుండగా, మిగిలిన వాటిని కొత్తగా నిర్మిస్తున్నారు. ఈ కిచెన్ల నిర్మాణ వ్యయంలో ప్రభుత్వం తన వాటాగా 70 శాతం నిధులను భరిస్తుండగా, మిగిలిన 30 శాతం మొత్తాన్ని భాగస్వామ్య స్వచ్ఛంద సంస్థలు సమకూరుస్తున్నాయి. తెలంగాణ విద్యా సంక్షేమ, మౌలికాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటికే ఈ టెండర్ల ప్రక్రియ విజయవంతంగా పూర్తయింది.

**త్వరలో అన్ని జిల్లాలకు విస్తరణ**

ఈ పథకం ద్వారా భవిష్యత్తులో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రీప్రైమరీ (పూర్వ ప్రాథమిక) స్థాయి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుకునే దాదాపు 22 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరనుంది. ఇందుకోసం ప్రభుత్వం వార్షికంగా రూ.720 కోట్లను కేటాయించింది. ఈ నిధులలో అల్పాహారానికి రూ. 540 కోట్లు ఖర్చు చేయనుండగా, విద్యార్థుల శారీరక దృఢత్వం కోసం అందించే పాల కొరకు రూ.180 కోట్లను వినియోగిస్తారు. ఇందులో ప్రత్యేకంగా ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థుల అల్పాహార అవసరాల కోసమే ప్రభుత్వం రూ.56 కోట్ల నిధులను కేటాయించడం గమనార్హం.

**జూనియర్ కళాశాలల్లోనూ మధ్యాహ్న భోజనం**

ఇప్పటివరకు కేవలం ప్రభుత్వ పాఠశాలలకే పరిమితమైన ప్రతిష్టాత్మక 'మధ్యాహ్న భోజన పథకాన్ని' ఇకపై ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు సైతం విస్తరిస్తూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర విద్యార్థులందరికీ ఈ పథకం వర్తిస్తుంది. అల్పాహారంతో పాటే రేపటి నుండి తొలి విడతగా 33 ప్రభుత్వ కాలేజీల్లో ఈ మధ్యాహ్న భోజనాన్ని ప్రారంభిస్తున్నారు.

# పాఠశాలల పునః ప్రారంభానికి సర్వం సిద్ధం -: మండల విద్యాధికారి రవీందర్ రాజు



పాఠ్య పుస్తకాలు నోటు పుస్తకాలు అన్నిటిని
పాఠశాల స్థాయిలో చేరీవేత పూర్తి
పాఠశాలల్లో పరిశుభ్రత మంచినీరు టాయిలెట్స్
కిచెన్ నిర్వహణపై ప్రత్యేకమైన శుద్ధ
ఎన్రోల్మెంట్ పెంపు కై ప్రత్యేకమైన చొరవ
ఈ సంవత్సరం ఒకటి నుంచి ఐదో తరగతికి కాకుండా 6 నుంచి 10వ తరగతికి కూడా వర్క్ బుక్స్
త్వరలో కొత్త డిజైన్లతో యూనిఫార్మ్ పంపిణీ
విద్యా సంస్థల ప్రారంభం నుంచే విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలపై ప్రత్యేకమైన శ్రద్ధ .

**కూకట్ పల్లి జూన్ 14 ( వాస్తవ తెలంగాణ )** 2026-27 విద్యా సంవత్సరానికి పాఠశాలన్నీ పునః ప్రారంభం కాబోతున్నాయి. ఈ సందర్భంగా మండల విద్యాధికారి రవీందర్ రాజు ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల యొక్క ప్రధానోపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించి ఈ విద్యా సంవత్సరానికి సంబంధించిన సంసిద్ధతను సమీక్షించడం జరిగింది. అదేవిధంగా ఈ విద్యా సంవత్సరానికి విద్యార్థులకు కావాల్సిన పాఠ్యపుస్తకాలను నోట్ పుస్తకాలను పాఠశాల స్థాయి వరకు చేర్చి విద్యా ర్థులకు 15వ తేదీ నుంచి అందజేయడానికి సం సిద్ధంగా ఉంచడం జరిగింది. అదేవిధంగా ముఖ్యమంత్రి బ్రేక్ ఫాస్ట్ మరియు పాలు అందజేసే మొదటి దశ కార్యక్రమంలో భాగంగా కూకట్ పల్లి మండలంలో మూడు పాఠశాలలను ఎంపిక చేయడం జరిగింది. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూకట్ పల్లి , మండల ప్రాథమిక పాఠశాల కుకట్ పల్లి బాలికలు, మరియు మండల ప్రాథమిక పాఠ శాల కుకట్ పల్లి బాలుర, లలో 15వ తేదీ నుంచి విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ ను అందజే స్తామన్నారు . అదేవిధంగా పాఠశాల ఆవరణలో తరగతిలో పరిశుభ్రత కిచెన్ షెడ్ ఎమ్ డి ఎమ్ యొక్క నిర్వహణ కావాల్సిన పరిశుభ్రత వంటి అంశాలపై విద్యార్థులకు తాగునీరు మధ్యాహ్న భోజనం వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకో వడం . ఈ సంవత్సరం ఒకటి నుంచి ఐదో తరగతి కే కాకుండా ఆరు నుంచి పదవ తరగతి వరకు కూడా వర్క్ బుక్స్ ను ప్రభుత్వం పంపిణీ చేయబోతోంది. అదేవిధంగా నూతనంగా డిజైన్ చేయబడిన యూనిఫార్మ్ ని కూడా త్వరలో పంపిణీ చేయబోతున్నారు. ఈ సంవత్సరం విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే విద్యార్థుల యొక్క ఎన్రోల్మెంట్ మరియు అభ్యసన సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోబోతున్నట్లు మండల విద్యా ధికారి తెలియజేశారు . అదేవిధంగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు అందరూ కూడా అనుమతులు లేకుండా పాఠశాలలు లేదా తర గతులు నిర్వహించకూడదని, విద్యార్థుల యొక్క చైల్డ్ సేఫ్టీ పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు.

# వీరశైవ లింగాయత్ సమాజ సభ్యులుప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా ఘన సన్మానం



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశిపై పట్టణం లోని ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా సదాశివపేట వీరశైవ లింగాయత్ సమాజ సభ్యులు,56 సార్లు రక్తదానం చేసి సమాజ సేవలో విశేష కృషి చేస్తున్న శివశ్రీ బత్తుల అనిల్ కుమార్ గారిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సమాజ అధ్యక్షులు గంధిగా రాజు మాట్లాడుతూరక్తదానం మహాదానంఅని పేర్కొన్నారు. మన ఒక్క రక్తదానం ద్వారా ఎన్నో ప్రాణాలను కాపాడవచ్చని రక్తానికి ప్రత్యామ్నాయం లేదని ప్రతి ఆరోగ్యవంతుడు స్వచ్ఛందంగా రక్తదానం చేసి మానవతా సేవలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.కార్యనిర్వాహక అధ్యక్షులు అన్మిశెట్టి జయప్రకాశ్ మాట్లాడుతూ ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా రక్తదాతలందరికీహృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. మరింత మంది రక్తదానానికి ముందుకు వచ్చి ప్రాణదాతలుగా నిలవాలని ఆకాంక్షించారుమీ రక్తపు చుక్క ఎవరికో జీవన దీపంఅని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అడ్వకేట్ వీరు మహేందర్ కశెట్టి రమేష్ షాబాద్ వీరన్న తాటికొండ నాగనాథ్ పాండురంగారెడ్డి బోనగిరి రమేష్ తదితరులు పాల్గొని శివశ్రీ బత్తుల అనిల్ కుమార్ గారిని ఘనంగా సన్మానించారు.

# ఘనంగా బి జె పి సీనియర్ నాయకులు ఆర్శనపల్లి సూర్యరావు జన్మదిన వేడుకలు



**కూకట్ పల్లి జూన్ 14 (వాస్తవ తెలంగాణ )** కూకట్పల్లి భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకులు అరసనపల్లి సూర్యరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని సూర్యరావు ని శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం పుష్పవృక్షాన్ని అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి సూర్యరావు అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు ఆర్శనపల్లి సూర్యరావు జన్మదిన సందర్భంగా కూకట్పల్లి భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని సూర్యరావు ని శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం పుష్పవృక్షాన్ని అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి సూర్యరావు అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ మాధవరం కాంతారావు, బీజేపీ సీనియర్ నాయకులు నాయినేని సూర్యప్రకాష్ రావు,ఆకుల వెంకట స్వామి,జిల్లా కార్యదర్శి యంజాల పద్మయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు తదితరులు పాల్గొని శ్సర్యరావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ మాధవరం కాంతారావు, బీజేపీ సీనియర్ నాయకులు నాయినేని సూర్యప్రకాష్ రావు,ఆకుల వెంకట స్వామి,జిల్లా కార్యదర్శి యంజాల పద్మయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు తదితరులు పాల్గొనరు.

# 121 సార్లు రక్తదానం చెసిన లింగాల రవికుమార్ ఘనంగా సన్మానం




**, కూకట్ పల్లి , జూన్ 14, (వాస్తవ తెలంగాణ )**అంతర్జాతీయ రక్తదాతల దినోత్సవం సందర్భంగా దిశ లా ఫర్మ్ ఆధ్వర్యంలో రక్తదాతలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీ సాయి ఫేమస్ ఉడిపి టిఫిన్స్ అధినేత లింగాల రవికుమార్‌ను, ఆయన సతీమణి వడ్డే శాంతి మహేశ్వరిని హైకోర్టు ప్రముఖ న్యాయవాది నాగేశ్వర్ రావు పూజారి సత్కరించి అభినందించారు. ఇప్పటి వరకు 121 సార్లు రక్తదానం చేయడం అభినందనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా రక్తదాత రవికుమార్ మాట్లాడుతూ రక్తదానం చేయడం అంటే ప్రాణదానం చేయడమే అన్నారు. తాను ప్రతీ 3 నెలలకు ఒకసారి రక్తదానం చేస్తానని చెప్పారు. రక్తదానం చేయడం వల్ల నీరసం వస్తుందని కొందరు అపోహపడతారని, అలాంటిది ఏమీ ఉండదని వెల్లడించారు. రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదాతల దినోత్సవం సందర్భంగా లభించిన ఈ గుర్తింపు తమకు మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో కూడా రక్తదాన సేవలను కొనసాగిస్తామని దంపతులు రవికుమార్, శాంతి మహేశ్వరి తెలియజేశారు.

# అనారోగ్య బాధితుడికి రూ.2 లక్షల ఎల్ ఓ సి అందజేసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం తొగర్‌పల్లి గ్రామానికి చెందిన ప్రశాంత్ కుమార్ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నిమ్స్ లో చికిత్స పొందుతున్నారు. చికిత్స కోసం భారీ ఖర్చులు కావడంతో కుటుంబ సభ్యులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం ఎమ్మెల్యే చింత ప్రభాకర్ దృష్టికి తీసుకువచ్చారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ రూ. 2 లక్షల ఎల్‌ఓసి లెటర్ ఆఫ్ క్రెడిట్ మంజూరు చేయించారు. సదాశివపేటలోని తన నివాసంలో బాధిత కుటుంబ సభ్యులకు ఎల్‌ఓసి పత్రాలను అందజేశారుఈ సందర్భంగా ప్రశాంత్ కుమార్ త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఆపద సమయంలో అండగా నిలిచి సహాయం అందించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు విఠల్, పార్టీ జనరల్ సెక్రెటరీ గోవర్ధన్ రెడ్డిసదాశిపేట మండల పార్టీ అధ్యక్షులు గొల్ల అంజన్న ,గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రోళ్ల రవి సైదాపూర్ సర్పంచ్ రామ గౌడ్మాజీ ఎంపిటిసి సంతోష్ రెడ్డి టెంటు బాలు మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు మహేందర్ రెడ్డిరచిత్ గంగయ్య, అమీర్ హానక్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ రక్తదాతకు సన్మానం సామాజికసేవ మన అందరి బాధ్యత - మాజీ మంత్రి కేటీఆర్

## తెలంగాణ భవన్లో కేటీఆర్ చేతుల మీదుగా ఉత్తమ రక్తదాత సంతోష్ రావు కు సన్మానం





**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి** // రేగోడ్, జూన్ 14: ప్రపంచ రక్తదానదాతల దినోత్సవం సందర్భంగా తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి కేటీఆర్ అందోల్ నియోజకవర్గం రేగోడ్ మండలం టీ.లింగంపల్లి గ్రామ యువత శాంరాయినోళ్ళ సంతోష్ రావు ను ఉత్తమ రక్త దాతగా అభినందిస్తూ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రక్తదాతలకు శుభాకాంక్షలు తెలిపారు.సామాజిక సేవా అనేది మన అందరి బాధ్యత, యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలని అన్నారు.ఇప్పటి వరకు 41సార్లు రక్తదానం చేసిన సంతోష్ రావు ను అభినందించారు.సంతోష్ రావు మాట్లాడుతూ వారు 2006 నుండి రక్తదానం చేస్తూ తోటి యువతకు, ప్రజలకు రక్తదానం పైన అవగాహన కల్పిస్తూ తోటి యువతకు ప్రోత్సహం కల్పిస్తున్నట్లు తెలిపారు.వీరు నారాయణఖేడ్ బ్లడ్ డోనర్స్ అనే వాట్సాప్ గ్రూప్ 2017 లో మహమ్మద్ ముజాహిద్ చిస్తీ వ్యవస్థాపకులుగా ఉంటూ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మున్నీర్, సభ్యులుగా సంతోష్ రావు పాటిల్, ఓం ప్రకాష్ , రాజు ఇలా అనేకమంది యువతతో కొనసాగడం జరుగుతుంది.ఈ నారాయణఖేడ్ బ్లడ్ డోనర్స్ ఒక వాట్సాప్ గ్రూప్ పెట్టుకొని తద్వారా ఇప్పటి వరకు అనేక రక్తదానా శిబిరాలను ఏర్పాటు చేసి దాదాపు 6 వేల పైచిలుకు మందికి రక్తన్ని అందించడం జరిగింది.ఇదే స్పూర్తితో యువత ముందుకు రావాలని సంతోష్ రావు యువతను కోరారు.

